నారాయణ సూక్తము

- భావార్ధముతో -

తైత్తరీయ అరణ్యకమ్ 4.10.13

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

సూర్యసూక్తమ్

ఓం నమో మిత్రస్య వరుణస్య చక్షసే మహో దేవాయ తదృతం సవర్యత।
దూరేధృశే దేవజాతాయ కేతవే దివస్పుత్రాయ సూర్యాయ శంసత॥ 01.

సా మా సత్యోక్తిః పరి పాతు విశ్వతో ద్యావా చ యత్ర తతనన్నహాని చ।
పిశ్వమన్యన్ని విశతే యదేజతి విశ్వాహాపో విశ్వాహోదేతి సూర్యః॥ 02.

స తే అదేవః ప్రదివో ని వాసతే యదేతశోభిః పతరై రథర్యసి।
ప్రాచీనమన్యదను వర్తతే రజ ఉదన్యేయ జ్యోతిషా యాసి సూర్య॥ 03.

యేన సూర్య జ్యోతిషా బాధసే తమో జగచ్చ విశ్వముది-యర్షి భానునా।
తేనాస్మద్విశ్వామనిరామనాహుతిమపామీవామప దూష్ష్వప్న్య సువ॥ 04.

విశ్వస్య హి ప్రేషితో రక్షసి వ్రతమహేళయన్నుచ్చరసి స్వధా అను।
యదద్య త్వా సూర్యాపబ్రవామహే తం నో దేవా అను మంసీరత క్రతుమ్॥

తం నో ద్యావాపృథివీ తన్న ఆప ఇంద్రః శృణ్వన్తు మరుతో హవం వచః।
మా శూనే భూమ సూర్యస్య సంధృసి భద్రం జీవన్తో జరణామశీమహి॥ 06.

విశ్వాహా త్వా సుమనసః సుచక్షసః ప్రజావన్తో అనమీవా అనాగసః।
ఉద్యంతం త్వా మిత్రమహో దివేదివే జ్యోగ్జీవాః ప్రతి పశ్యేమ సూర్య॥ 07.

మహి జ్యోతిర్బిభ్రతం త్వా విచక్షణ భాస్వన్తం చక్షుషే చక్షుషే మయః।
ఆరోహన్తం బృహతః పాజసస్పరి వయం జీవాః ప్రతి పశ్యేమ సూర్య॥ 08.

యస్య తే విశ్వా భువనాని కేతునా ప్ర చేరతే ని చ విశన్తే అక్తుభిః।
అనాగాస్త్వేన హరికేశ సూర్యా హ్నాహ్నా నో వస్యసావస్యసోదిహి॥ 09.

శం నో భవ చక్షసా శం నో అహ్నా శం భానునా శం హిమాశం ధృణేన।
యథా శమధ్వంఛమసద్ దురోణే తత్ సూర్య ద్రవిణం ధేహి చిత్రమ్॥ 10.

-- ఓం శాంతిః శాంతిః శాంతిః --

Kiron Type Institute

శ్రీ నారాయణ సూక్తమ్ - భావార్థముతో -

సామాన్యంగా దీనిని పురుష సూక్తంతో కలిపి పారాయణ చేస్తారు.
ముఖ్యంగా దీనిని మంత్రపుష్పంలో ప్రధాన భాగంగా పఠిస్తారు.

ఈ సూక్తం ధ్యాన పద్దతిని వివరిస్తుంది. ధ్యానంచేయడానికి ముందుగా ఈ సూక్తాన్ని పారాయణ చేసి దీని భావాన్ని చింతన చేస్తూ వుండడం ప్రగాఢ ధ్యానానికి దోహదం చేస్తుంది.

మొదట భగవంతుని మహిమ తెలుపబడింది. పిదప ఆయనను ఎలా, ఎక్కడ ధ్యానించాలో పేర్కొనబడింది. ధ్యానంలో మనస్సును ఎలా లగ్నం చేయాలి అన్న విషయం యీ సూక్తంలో అద్భుత రీతిలో వివరింపబడినది.

(పాఠం చెప్పకునే ముందు గురుశిష్యులు చెప్పకునే శాంతిమంత్రమిది)

శాంతిమంత్రం:- హరిః ఓమ్

సహనావవతు। సహనౌభునక్తు। సహవీర్యం కరవావహై।
తేజస్వినావధీత మస్తు మావిద్విషావ(హై)మై। ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః॥

భగవంతుడు మన ఇద్దరినీ రక్షించుగాక. మన ఇద్దరినీ వృద్ధి చేయుగాక. ఈ అధ్యయనానికి అవసరమైన శక్తి మన ఇద్దరికీ అబ్బునుగాక. మనం చదివేది మన ఇద్దరికీ వెలుగుని ఆపాదించు గాక. మన మధ్యలో విభేదాలు తలయెత్తకుండు గాక.

భగవంతుని మహిమను మొదటి ఐదు మంత్రాలు తెలుపుతున్నాయి.

01. సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువమ్।
విశ్వం నారాయణం దేవ మక్షరం పరమం పదమ్॥

(వేలాది తలలు గలవాడూ ప్రకాశిస్తున్నవాడూ, సమస్తాన్ని చూస్తున్నవాడూ, యావత్ప్రపంచానికీ మంగళకరుడూ, ప్రపంచమై ఉన్నవాడూ, నాశనం లేనివాడూ, అత్యున్నత స్థితి అయినవాడూ ఆయిన నారాయణుడనే దైవాన్ని ధ్యానిస్తాను)

(అనంత శిరములు, అనంత నేత్రములు కలవాడును, విశ్వమునకు సుఖమును కల్గించు వాడును, సర్వప్రాణులకు ఆధారభూతుడును, నిత్యు
డును విశ్వశ్రేయమును కూర్చువాడును, మంగళకరుడును, మోక్ష ప్రదాతయునగు నారాయణునకు నా నమస్కారము)

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

02. విశ్వతః పరమా న్నిత్యం విశ్వం నారాయణగ్ం హరిమ్।
విశ్వ మే వేదం పురుష స్త ద్విశ్వ ముపజీవతి।

ఈ విశ్వానికన్నా ఉన్నతుడూ, నిత్యుడూ, యీ విశ్వమై ఉంటున్నవాడూ, ఈ విశ్వం పరమాత్మ (పురుష) మాత్రమే; అందువల్ల అది ఆయనపై ఆధారపడి ఉంటుంది. భక్తుల కష్టాలను(బాపువాడూ) నాశనం చేసే; శాశ్వతమైన, సర్వవ్యాప్తి అయిన నారాయణుని నేను ధ్యానిస్తాను.

03. పతిం విశ్వస్యాత్మే(్య)శ్వరగ్ం శాశ్వతగ్ం శివ మచ్యుతమ్।
నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానాం పరాయణమ్॥

(విశ్వానికి నాథుడూ, జీవులకు ఈశ్వరుడూ, శాశ్వతుడూ, మంగళరూపుడూ, వినాశం లేనివాడూ, విశిష్టంగా తెలుసుకోవలసిన వాడూ, సమస్తానికీ ఆత్మయై ఉన్నవాడూ, శరణు పొందదగిన ఉత్కృష్టుడూ అయిన నారాయణుని ధ్యానిస్తాను)
(విశ్వరూపుడును, విశ్వానికి అతీతమైనవాడు, పరమాత్మయు, విశ్వమే తానైనవాడు, నిత్యుడు, సర్వము వ్యాపించినవాడు, విశ్వానికి జీవనాధారమైనవాడు, విశ్వపతి, విశ్వానికి ఈశ్వరుడు, శాశ్వతుడు, మంగళకరుడు, నాశరహితుడు, విశ్వాత్ముడు, విశ్వపరాయణుడు,వేదాదులచే ప్రశంసింపబడినవాడును, మునులచే ప్రస్తుతింపబడినవాడు, గురు శుశ్రూషాదులచే తెలిసికొనదగినవాడు ఐన శ్రీమన్నారాయణునకు నమస్కరిస్తున్నాను.)

04. నారాయణ పరో జ్యోతి రాత్మా నారాయణః పరః।
నారాయణ పరం బ్రహ్మ తత్త్వం నారాయణః పరః॥
నారాయణ పరో ధ్యాతా ధ్యానం నారాయణః పరః।

(నారాయణుడే పరంజ్యోతి, అతడే పరమాత్మ. నారాయణుడే పరబ్రహ్మం. నారాయణుడే పరతత్త్వం. సత్య స్వరూపుడు, సర్వోత్తముడును నారాయణుడే. ధ్యానించే వారిలో శ్రేష్ఠుడు నారయణుడే. నారాయణుడే ఉత్కృష్టమైన ధ్యానం. అట్టి నారాయణునకు నమస్కారము)

Kiron Type Institute

(ఇన్ని మహిమలతో విరాజిల్లుతూవున్న భగవంతుడు మన అంతరంగంలోనే నెలకొని ఉన్నాడని తదుపరి మంత్రం తెలుపుతుంది)

05. యచ్చ కిఞ్చి జ్జగత్సర్వం దృశ్యతే శ్రూయతేఽపి వా॥
అంత ర్బహిశ్చ త త్సర్వం వ్యాప్య నారాయణః స్థితః।

(ఈ ప్రపంచం అంతటా కనిపిస్తూవున్నది ఏదైనా లేక వినిపిస్తూ వున్నది ఏదైనా అంతా నారాయణుడే. ఈ కనిపించే, వినిపించే సమస్త జగత్తునందు – లోపలా, వెలుపలా – అంతటా ఆ పరమాత్మయే (నారాయణుడే) వ్యాపించి యున్నాడు.)

06. అనంత మవ్యయం కవిగ్ం సముద్రేఽన్తం
విశ్వశంభువమ్॥
పద్మకోశ ప్రతీకాశగ్ం హృదయం చాప్యధోముఖమ్।

అనంతుడూ, అవినాశుడూ, సర్వజ్ఞుడూ, సంసార సాగర అంతాన ఉండేవాడూ, యావత్ప్రపంచానికి మంగళకరుడూ ఆ నారాయణుడే. నారాయణుని అధో ముఖమైన తామర మొగ్గలా ఉన్న హృదయంలో ధ్యానిస్తాను.)

(బ్రహ్మాండమునందు స్వల్పమైన జగత్తు మహాకాశమున ఘటాకాశమువలె వుంది. నారాయణుడే బాహ్యాభ్యంతరములందంతట నిండియున్నాడు. అతడు నాశరహితుడు, అచ్యుతుడు. అతనే ధ్యానము సాగరరూపమగు సంసారమునందు వైరాగ్యమును కల్గించును. జీవులను సంసార సముద్రము దాటించి విముక్తిని ఇచ్చును. అతడు విశ్వమునకు సుఖమును కల్గించువాడు.) (అంటే పరమాత్మ సర్వవ్యాపి. ఆయన లేని చోటు లేదు. అన్నింటికీ లోపలా - బయటా ఆయనే. ఆయన ఎలాంటి వాడు? - ఆయన అనంతుడు - నాశనంలేనివాడు - సర్వజ్ఞుడు - విశ్వవిరాట్ పురుషుడు) (మరి అట్టి పరమాత్మ ఎక్కడున్నాడు? ఎక్కడ వెతకాలి? నీలోనే. - నీలో ఎక్కడ?)

హృదయం ఎక్కడ ఉంది?

భౌతిక హృదయం ఎక్కడ (కాస్త ఎడమ వైపుగా ఉంటుంది) ఉంటుందో అందరికీ తెలిసిన సంగతే.

ఇది పారమార్థిక హృదయం. దీనికి మూడు లక్షణాలు వుంటాయి.

07. అథో నిష్ట్యా విత స్త్యాంతే నాభ్యా ముపరి తిష్ఠతి॥
జ్వాలమాలాకులం భాతి విశ్వ స్యాఽఽయతనం మహత్।

ఒకటవది: కంఠం క్రింద నాభికి పైన జానెడు దూరంలో ఉంది. అంటే ఆధ్యాత్మిక హృదయం మధ్యలో ఉంది. రెండవది: దీపంలో వుండే పైన (చివర) వెలుగుల వరుసతో చుట్టుకొనివుంది. మూడవది: ఆ హృదయం దేదేప్యమానమైనది. ఈ మూడు లక్షణాలు భౌతిక హృదయానికి వర్తించవు.)

(నాభికిపైభాగమునను, కంఠమునకు దిగువగను (12)ద్వాదశాంగుళ పరిమాణము గల భాగమున అధోముఖముగల కమలమువంటి హృదయము కలదు. కంఠానికి బెత్తెడు క్రిందుగా - నాభి(బొడ్డుకు)కి జానెడు పైన గల గుండెకు కుడివైపుగా దూరంలో హృదయ కుహరం ఉంది. అక్కడ దిగువ ముఖంగా – అంటే వాల్చేసిన ముఖంతో తామర మొగ్గలాంటి పద్మకోశం ఉంది. కోశం అంటే ఒర – పద్మంలాంటి ఒర - అందులో...)

08. సంతతగ్ం శిలాభిస్తు లంబ త్యాకోశ సన్నిభమ్॥
తస్యాంతే సుషిరగ్ం సూక్ష్మం తస్మిన్ త్సర్వం ప్రతిష్ఠితమ్।

– – ఈ హృదయం లోపల ఉన్నది ఒక ఆకాశం – –

తామర మొగ్గవంటి హృదయం నలువంకల నాడులతో ఆవృతమై వ్రేలాడుచున్నది. జ్వాలామాలికలచే ప్రకాశించుచు, నానావిధములగు నాడీ సముదాయములు వ్రేలాడుచుండు హృదయ కమలము నారాయణునకు స్థానము. దాని లోపల సూక్ష్మ ఆకాశం ఉన్నది. అంతా దాన్లో నెలకొని వుంది.)

(ఈ పద్మ కోశంలో సమస్త బ్రహ్మాండానికి ఆధారభూతమైనట్టిది, చాలా గొప్పదైనదీ, ప్రజ్వలిస్తున్న జ్వాలలతో కూడినట్టిది ఐన పరమాత్మ దేదీప్యమానంగా ప్రకాశిస్తున్నాడు. - ఈ పద్మ కోశం నుండి అనేక నాడులు - నాళాలు - దేహమంతటా అన్ని వైపులకు వ్యాపించి ఉన్నాయి)

ఆకాశంలో ప్రాణం నెలకొని ఉంది.

09. తస్య మధ్యే మహా నగ్ని ర్విశ్వార్చి ర్విశ్వతో ముఖః॥
సోఽగ్రభు గ్విభజ న్తిష్ఠ న్నాహార మజరః కవిః।

(సర్వత్రా ప్రకాశిస్తూ, అన్ని దిశలా వ్యాపిస్తున్న మహోన్నత మైన అగ్ని ఆ ఆకాశానికి నడుమన ఉంది. ప్రాణం అయిన ఆ అగ్ని. ఆ అగ్ని మొట్టమొదట భుజించేదిగాను, ఆహారాన్ని విభజించి ఇచ్చేదిగాను, దృఢమైనదిగాను, పాతపడనిదిగాను, అన్నింటిని చూసేదిగాను ఉన్నది.)

(ఆ హృదయకమలమున కగ్ర భాగమునందు కొద్దిగ వికసించిన కమలము వంటి కమలము కలదు. అది జీవస్థానము. అందు సర్వము ప్రతిష్ఠింపబడినది. ఆ కమలము మధ్యభాగము నందు అంతట ప్రజ్వలించు వైశ్వానరుడను జఠరాగ్ని కలదు. అందులో ఒక ప్రధానమైన నాడి ఉంది. దాని మధ్యలో ఒక సూక్ష్మమైన రంధ్రం అంటే ఖాళీ ప్రదేశం ఉన్నది. అక్కడ - అంటే ఆ ఖాళీలో అనేక ముఖాలుగల అగ్ని ఉన్నది. దీనినే వైశ్వానరాగ్ని (జఠరాగ్ని) అంటారు.)

ప్రాణం యొక్క జ్వాలగా జీవాత్మ ఉంటున్నది.

10. తిర్య గూర్ధ్వ మధ శ్శాయీ రశ్మయ స్తస్య సన్తతా॥
సంతాపయతి స్వం దేహ మాపాద తల మస్తకః।
తస్య మధ్యే వహ్ని శిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితః॥

ఆ ప్రాణం యొక్క కిరణాలు అడ్డదిడ్డంగా, పైన, క్రింద గా ప్రసరిస్తూ సర్వత్రా వ్యాపించి ఉన్నాయి. పాదం నుండి తల వరకు తన శరీరాన్ని వెచ్చగా ఉండేట్లు చేస్తుంది. దీని మధ్య అణు ప్రమాణమైన అగ్నిజ్వాల ఊర్ధ్వ ముఖంగా అమరివుంది.

(ఆ వైశ్వానరుడు భుజించి ఆహారము ఆయా భాగములలో విభజింపబడి క్రిందుగను, మీదుగను అడ్డముగనున్నది. అందలి కిరణములు ఆపాదమస్తకము వ్యాపించి ప్రకాశించుచున్నవి. ఈ అగ్ని జ్వాలలతో ఉంటుంది. ఆ జ్వాలలన్నీ ఎలా వ్యాపించి ఉన్నాయంటే - ఈ జ్వాలలన్నీ పైకీ, క్రిందికీ, ప్రక్కలకీ అన్ని వైపులకూ దేహమునందు

అంతటా ఉన్న నాడులలలోకి వ్యాపించి దేహాన్ని ఎప్పడూ వేడిగా ఉంచుతుంది. 98.40 వేడితో శరీరాన్ని చైతన్యవంతం చేస్తుంది. ఈ వేడిగనుక లభించక దేహం చల్లబడితే ఏం చేస్తారో తెలుసు కదా! వైశ్వానరోపాసకు లట్టి దేహకాంతిని సాధింపగలరు. జఠరాగ్ని మధ్య సూక్ష్మమగు జ్వాల పైకెగురుచున్నది.)

(ఈ జ్వాలలతో కూడిన అగ్ని పాదతలం (అరికాళ్ళ) నుండి మస్తకం (తల) వరకు అంతటావ్యాపించి తగినంత వేడినిచ్చి దేహాన్ని నిలుపుతుంది. అంటే దేహాన్ని వేడిగా చైతన్యంగా ఉంచే కేంద్రం హృదయకోశంలో ఉన్నదన్నమాట) (ఈ అగ్నియే – వైశ్వానరాగ్నియే మనం తిన్న ఆహారాన్ని పచనం చేసి – ఆ సారాన్ని సప్తధాతువులకు – అంటే – చర్మం, రక్తం, మాంసం, క్రోవ్వు, ఎముకలు ఇలా అన్నింటికి సరఫరా చేస్తుంది. ఏయే భాగాలకు ఎంతెంత సారాన్ని – ఎప్పుడెప్పుడు ఏ విధంగా అందించాలో ఆ విధంగా అందించి శరీరాన్ని నిలబెడుతుంది. ఈ విషయాన్నే బృహదారణ్యకోపనిషత్తు కూడా చెబుతున్నది – (మంత్రం) అయమగ్నిర్ వైశ్వానరో యో ఉ_య మంతః పురుషే యేనేద మన్నం పచ్యతే, యదిద మద్యతే, తస్యైష ఘోషో భవతి యమే తత్ కర్ణావ పిధాయ శృణోతి। సయదోత్క్ర మిష్యన్ భవతి నైనం ఘోష శృణోతి॥ – అంటే – మనుష్యుల హృదయ కమలంలో ఉన్న ఈ వైశ్వానరాగ్ని తిన్న అన్నాన్ని పచనం చేస్తుంది. ఇది మనలో ఉన్నట్లు ఎలా తెలుస్తుంది? – మన రెండు చెవులు మూసుకుంటే మనకు "ఊ" అనే ఘోష(ధ్వని) ఎడతెగకుండా వినిపిస్తుంది. ఈ ధ్వని వైశ్వానరాగ్నిదే. మరణ సమయంలో ఈ అగ్ని దేహంలో నుండి బయటకు వెళ్ళటానికి పూనుకోవటంతో అప్పుడు ఈ ఘోష మనకు వినిపించదు – ఈ ఘోష తగ్గితే రోజులు దగ్గరపడ్డట్టే అని తెలుసుకోవచ్చు) ఇలా శరీరాన్ని నెలబెట్టే వైశ్వానర అగ్నిజ్వాలల్లో పరమాత్మ ఏ రూపంలో ఎలా ఉన్నాడు?)

(మనం తిన్న అన్నాన్ని ఆ అగ్ని సముచిత భాగాలుగా విభజిస్తుంది. ఆ అగ్ని కిరణాలు ఆపాదమస్తకం వ్యాపించి వున్నాయి. ఈ న్యాసముచే యోగధ్యానాదులు చేసేవారు మహాతేజోవంతులౌతారు)

11. నీలతో యదమధ్యస్థా ద్విద్యుల్లేఖే వ భాస్వరా।
నీవారశూకవ త్తన్వీ పీతా భాస్వ త్యణూపమా॥

కారుమేఘం మధ్యనుండి వెలుగును విరజిమ్మే మెరపు తీగలా, వరి మొలకలా ఆత్మ ప్రకాశిస్తూ ఉంటుంది. సన్నగా, బంగారు ఛాయగాను, అణువులా సూక్ష్మమైనదిగాను ఆ ఆత్మ ప్రకాశిస్తూ ఉంటుంది. ఆ సూక్ష్మజ్వాల నీలమేఘముల మధ్యనుండి మెఱపుతీగవలెనున్నది. నీవార ధాన్యపు ముల్లువలె సూక్ష్మమై పచ్చని కాంతితో ఆ జ్వాల అణురూపమున నున్నది.)

(హృదయకుహరంలోని ప్రధాననాడి మధ్యలోని రంధ్రంలో ఉన అగ్నిజ్వాలల్లో - ఒక అగ్నిజ్వాల (వహ్నిశిఖ) సూక్ష్మాతి సూక్ష్మ మైనది. (అణీయ), పైకి లేచి ఉన్నది (ఊర్ధ్వా) అది ఎలా ఉంది? - నీలమేఘం హద్యన మెరిసే మెరుపు తీగలాగ (విద్యుల్లేఖ) ప్రశాశిస్తూ ఉన్నది. దాని రంగు పీతవర్ణ - అంటే పసుపు రంగు. అది వడ్లగింజ మొనలాగా (నీవార శూకవత్) సూక్ష్మంగా ఉన్నది.)

జీవాత్మలో భగవంతుడు విరాజిల్లుతున్నాడు.

12. తస్యా శ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః।
స బ్రహ్మ స శివ స్స హరి స్సేంద్ర స్సోఽ (అ)క్షరః
పరమ స్స్వరాట్॥

(ఆ (అగ్నిశిఖ)జ్వాలకు మధ్యభాగమున పరమాత్మ సుప్రతిష్ఠితుడై ఉన్నాడు. అతడే బ్రహ్మ. అతడే రుద్రుడు. అతడే విష్ణువు. ఇంద్రుడును అతడే. అతడు అవినాశి(వినాశము లేనివాడు) స్వప్రకాశమానుడు. శాశ్వతుడు, స్వయం ప్రకాశుడు, సర్వాధారుడు. ఆయనకంటే అధికుడు ఎవరూ లేనివాడు.)

(ఆ అగ్నిశిఖ మధ్యలో పరమాత్మ ఉంటాడు. బ్రహ్మ, శివుడు, విష్ణువు, ఇంద్రుడు అన్ని ఈ పరమాత్మయే. ఇతడే నాశరహితుడు, కూటస్థుడు. మూలకారణము, స్వయంప్రకాశము కలవాడు).

ఆ భగవంతుని కీర్తించాలి.

13. ఋతగ్ం సత్యం పరం బ్రహ్మ పురుషం కృష్ణపిఙ్గలమ్।
ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయ వై నమో నమః॥

కానవచ్చే వస్తుజాతాన్ని అందంగాను, దృశ్యానికి ఆధారంగా ఉన్న భగవంతుని, ప్రతి శరీరం అంతటా నిండివున్న నల్లని కాంతి గల విష్ణువు, తెల్లని కాంతి గల

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

శివుడు, ఒకరుగా మిశ్రితమైన రూపాన్ని. పరిపూర్ణ పవిత్రునీ, త్రినేత్రునీ, సమస్తాన్ని తన స్వరూపం గా పరిగ్రహించిన వాణ్ణి పదేపదే ప్రార్థిస్తూ నమస్కరిస్తాను.

(పరబ్రహ్మ, వ్యావహారిక, పారమార్థిక సత్యరూపుడు. అట్టి పరబ్రహ్మ, భక్తుల ననుగ్రహించుటకై ఉమామహేశ్వరాత్మకుడగుచున్నాడు. అతని దక్షిణ భాగము స్వర్ణచ్ఛాయతో భాసించును. పరమేశ్వరుడు యోగముచే జితేంద్రియుడు, త్రినేత్రుడు, జగత్కారణుడు. అట్టి పరమేశ్వరునకు నమస్కారము.) (ఋత(యధార్థ)స్వరూపుడు, సత్యస్వరూపుడు, పరమాత్ముడు, బ్రహ్మస్వరూపుడు, విశ్వాకారుడు, విశ్వనేత్రుడు, ప్రపంచమునకు సుఖము కల్గించువాడు, పింగళవర్ణుడు, ఉర్ధ్వరేతస్కుడు అగు భగవంతునకు నమస్కారము.)

14. ఓం నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహీ
తన్నో విష్ణుః ప్రచోదయాత్

నారాయణుని తెలుసుకుందాం. - అందు నిమిత్తం ఆ వాసుదేవుని ధ్యానిద్దాం. - ఆవిష్ణువు మనలను యీ ధ్యాన ప్రయత్నంలో ప్రేరేపించు గాక!

(శ్రీమన్నారాయణుడు, సర్వవ్యాప్తియైన వాసుదేవుడు, మహావిష్ణువు మా బుద్ధిని ఆలోచనను అపరోక్షానుభవ లాభసిద్ధియందు ప్రేరేపించును గాక).

(శ్రీమన్నారాయణుడు మాకు నామస్మరణములందు అపరోక్షబుద్ధిని ప్రచోదనము చేయుగాక).

ఓం శాంతిః శాంతిః శాంతిః

శరీరీనికి, మనసుకు, ఆత్మకు శాంతి కలుగుగాక!

// ఇతి శ్రీ నారాయణ సూక్తమ్ //

Kiron Type Institute

-- విష్ణు సూక్తమ్ --

ఓం విష్ణోర్నుకం వీర్యాణి ప్రవోచం యః పార్థివాని విమమే రజాగ్ంసి యో అస్కభాయదుత్తరగ్ం సధస్థం విచక్రమాణస్త్రేధోరుగాయో విష్ణోరరాటమసి విష్ణోః పృష్ఠమసి విష్ణోః శ్నప్త్రేస్థో విష్ణోస్స్యూరసి విష్ణోర్ధ్రువమసి వైష్ణవమసి విష్ణవే త్వా॥ 01.

తదస్య ప్రియమభిపాథో అశ్యామ్। నరో యత్ర దేవయవో మదంతి। ఉరుక్రమస్య సహి బంధురిత్థా। విష్ణోః పదే పరమే మధ్వ ఉథ్సః। ప్రతద్విష్ణుస్స్తవతే వీర్యాయ। మృగో న భీమః కుచరో గిరిష్ఠాః। యస్యోరుషు త్రిషు విక్రమణేషు। అధిక్షియంతి భువనాని విశ్వా। పరో మాత్రయా తనువా వృధాన। న తే మహిత్వమన్వశ్నువంతి॥ 02.

ఉభే తే విద్మ రజసీ పృథివ్యా విష్ణో దేవత్వమ్। పరమస్య విథ్సే। విచక్రమే పృథివీ మేష ఏతామ్। క్షేత్రాయ విష్ణుర్మనుషే దశస్యన్। ధ్రువాసో అస్య కీరయో జనాసః। ఊరు క్షితిగ్ం సుజనిమాచకార। త్రిర్దేవః పృథివీమేష ఏతామ్। విచక్రమే శతర్చసం మహిత్వా। ప్రవిష్ణురస్తు తవసస్తవీయాన్। త్వేషగ్గ్హ్యస్య స్థవిరస్య నామ॥ 03.

అతో దేవా అవంతు నో యతో విష్ణు - ర్విచక్రమే। పృథివ్యాస్సప్త ధామభిః। ఇదం విష్ణు - ర్విచక్రమే త్రేధా నిదధే పదమ్। సమూఢమస్య పాగ్ం సురే। త్రీణి పదా విచక్ర మే విష్ణుర్గోపా అదాభ్యః। తతో ధర్మాణి ధారయన్। విష్ణోః కర్మాణి పశ్యత యతో వ్రతాని పస్పశే। ఇంద్రస్స్యయుజ్యస్సఖా॥ 04.

తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యంతి సూరయః। దివీవ చక్షురాతతమ్। తద్విప్రాసో విపన్యవో జాగృవాగ్ం సస్సమింధతే। విష్ణోర్యత్పరమం పదమ్। పర్యాప్త్యా అనంతరాయాయ సర్వస్తోమోతి రాత్ర ఉత్తమ మహర్భవతి సర్వస్యాప్త్యై సర్వస్య జిత్త్యై సర్వమేవ తేనాప్నోతి సర్వం జయతి॥ 05.

-- ఓం శాంతిః శాంతిః శాంతిః --

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్
Kiron Type Institute



కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute